# బుడగ

దివ్యప్రభాకర్

పార్వతి ఈ పాటికి ఢిల్లీ చేరుకుని ఉంటుంది. వాళ్ళన్నయ్యా, వదినా స్టేషన్‌కి వచ్చి ఆమెను రిసీవ్ చేసుకుని ఉంటారు. ఈవేళ వాళ్ళకి పండుగే! తెలుగుదేశంలోని ఈ మూల నుంచి భారతరాజధాని వరకూ తన చెల్లెలు ఒక్కత్తే ప్రయాణం చేసి వచ్చినందుకు సోమశేఖరం ఎంత మురిసిపోతాడో! పార్వతిని తెగ పొగుడుతాడు, తన భార్యముందు!

పార్వతి ధైర్యంగా ప్రయాణం చేయగలదనీ, క్షేమంగా చేరగలదనీ నా నమ్మకం. ఆమె హిందీ, ఇంగ్లీషు, అరవం ధారాళంగా మాట్లాడగలదు.

'దేవత లేని గుళ్ళో నా కేం పని?' అనుకుని ఇంటికి పోవటం మానేశాను. పగళ్ళు ఆఫీసులోనూ, సాయంత్రాలు ఈ కాలవగట్టునా, రాత్రుళ్ళు ఒంటిగంటవరకూ వాటిని కనిపెట్టిన వాడి పుణ్యమా అని సినిమాలూ. . . అనంతరం క్లబ్బుకి వెళ్ళి వరండాలో ఓ పేముసోఫా వేయించుకుని, కాళ్ళ దగ్గిరి కో కుర్చీ లాక్కుని కళ్ళు మూస్తే మళ్ళీ తెల్లవారే వరకూ పార్వతి కలలే కలలు! పార్వతి మాటలే మాటలు! పార్వతి చేతలే చేతలు!

కలల్లో పార్వతి ముఖం కొంతసేపు కనిపిస్తుంది. అంతలోనే మాయమౌతుంది. అయినా ఆమె పార్వతేనని నాకు నేను నచ్చచెప్పుకుంటాను. అయినా పార్వతి కాకుండా మరొకళ్ళు నా కల్లోకి ఎందుకు వస్తారు? ఆ అధికారం ఎవరికి మాత్రం ఎందుకు వస్తుంది?

తెల్లగా వెలుగు వచ్చి కనురెప్పల్ని గుచ్చేవరకూ కలలే! అప్పుడు క్లబ్ బోయ్ కాఫీ తెచ్చి మరీ నిద్ర లేపుతాడు. సోపూ, టవల్సూ క్లబ్‌లోనే ఏర్పాటు చేసుకున్నాను. పార్వతి తమిళ పత్రికల్లో చదివి తెలుగులో చెప్పిన జోక్స్ మళ్ళీ మళ్ళీ నాకు నేనే చెప్పుకుని నవ్వుకుంటూ స్నానం పూర్తి చేస్తాను. అలా క్లబ్ హాల్లోకి వచ్చేసరికి రాత్రి తాలూకు అడుగూబడుగూ ఇద్దరో, ముగ్గురో ఇంకా పేకముక్కలతో కుస్తీ పడుతూ కనిపిస్తారు!

"ఏం సుబ్బారావుగారూ!" అని పలకరిస్తే-"ఏ ముంది, మూడొందలకి పడిపోయాం" అని తెల్లగా నవ్వుతూ కుర్చీలో గొంతు క్కూర్చుంటాడు!

"ఏం సత్యంగారూ!" అంటే—"రాత్రి మెయిలుకి మెడ్రాసు వెళ్ళాల్సిన వాణ్ణి!. . . కానీ. . ." అని నసుగుతాడు.

"ఒరే! అయ్యగారికి కాఫీ, ఇడ్లీ తీసుకురారా!" అని పురమాయిస్తారు కూడా!

నా కీ రెండు రోజులనించీ ఇదొక జీవితం! చిత్రంగా గడిచిపోతూంది. నే నింత చిత్రంగా గడుపుతానని చూచాయగా తెలిసినా పార్వతి ససేమిరా వెళ్ళననేది.

పొద్దు పడమటికొండకు వాలింది. సూర్యుడు ఎర్రవారుతున్నాడు. నిన్నా, మొన్నాకూడా ఇంతే! ఈ వంతెనతో నాకు రెండు సాయంత్రాల పరిచయం. వంతెనమీద కూర్చుని నింగిలో సిందూరపు పొద్దునీ, నీటిలో నా ముఖాన్నీ మార్చి మార్చి చూసుకుంటూ కూర్చుంటాను. నీళ్ళలోకి చూసినప్పుడు నాతోపాటు పార్వతికూడా కనిపిస్తుంది. అలా కనిపించినప్పుడు ఒక్కొక్కసారి ఎంత సంతోషంగా, పొంగుగా ఉండేదో, మరోసారి అంత చిరాగ్గా, చిరుకోపంగా ఉండేది!

'ఇదేమిటి? మరీ ఇంత ఇది! తల్లి చెంగు విడవలేని చిట్టిపాపాయిలా! ఎలా బతికేది?. . . ఇదేం లాభం లేదు. రేపు లైబ్రరీకి వెళ్ళి రెండు ఆధ్యాత్మిక గ్రంథాలు తెచ్చుకోవాలి. అన్నా'. . . అందుకే ఈ పాడు కడుపుకి అన్నమే వేదాముర!. . . అనే వైపు మన కొద్దు అనిపిస్తూంది! మొన్నా, నిన్నాకూడా 'ఈ పుస్తకాలు రేపు తెచ్చుకోవాలి' అనుకున్నాను. కానీ రాత్రికి కంటికి కునుకు వచ్చేదే నాలుగు గంటలుగదా, ఆ కాసేపట్లోనే కలలు రావటం మానేస్తాయేమో అని బెంగపడిపోయాను. ఆ కలలు రాక పోవడం ఒక ఎత్తు. మరో రకమైన— అంటే వైరాగ్య సంబంధమైన కలలు రావటం మరో ఎత్తు. రెండూ జరిగితే పార్వతి వచ్చేసరికి నేను ఏమైపోతానో!

ఆ సూర్యుడికి అటూ ఇటూ ఆ సిందూరపు అంచు మబ్బుతునకలు లేకపోతే ఆకాశం ఆ పాటి అందగించేదా? అంతటి ఆకాశం, అంతంత మబ్బులూ రెండు బారల వెడల్పున్న కాలవ నీటిలో ఇమిడిపోయాయి. ఆ సిందూరపు రంగు నీటిలో ఇంద్రధనుస్సుగా పురి విప్పుకుంది. కళ్ళలో రంగుల కిరణాలు గుచ్చుకుంటున్నాయి. ఏది ఆకాశమో, ఏది నీరో కన్ను కనిపెట్ట లేకపోతూంది. ప్రకృతి ఇంత అందంగా ఉందా? లేకపోతే కన్ను మోసం చేస్తూందా? మనస్సు భ్రమపడిపోతూందా ? ? ఆలోచనకు అందటం లేదు. . . ఎందుచేత?

'ఏవిటది?' అని ప్రశ్నించుకుంటున్నాను. కళ్ళు చిరతలు కమ్మేశాయి. జరీ అంచు రోజారంగు . . . చీర! గాలి పోసుకుని ఒక చెంగు పెద్ద బుడగలా ఉబ్బింది!. . . ఆ చీర... ఆ చీర...నాకు బాగా తెలుసు! ఆ చీర నేను కనీసం వందసార్లయినా చూశాను. ఆ చీర ఇక్కడి కెలా వచ్చింది? ఈ కలవ నీటిలో తేలటం ఎలా సాధ్యం?. . . అది. . . అది చీర కాదు!

నా కాళ్ళు వణుకుతున్నాయి. శరీరంలోని శక్తి అంతా నా కళ్ళలోకి వచ్చేసింది. ఇంద్రధనుస్సే వెయ్యి ఇంద్రధనుస్సులుగా విశ్లేషించింది! . . . అది చీరకాదు. . . చీర మాత్రమే కాదు!. . . అది శవం!

కాలవమీదున్న వంతెన తాలూకు సిమెంటుగట్టుకి కొట్టుకుని, నీటి ఉరవడి బాగాలేక ఆగిపోయిం దది!... వంగి చూశాను. సూటిగా నీటిలో నా ముఖం. నా ముఖం నీడకు బారెడు దూరంలో ఆ శవం! బారెడు జుట్టు లుంగలు చుట్టుకుని నీటిమీద అటూ ఇటూ కదులుతూంది. నల్లనాచులాగా! శవం బోర్లా పడి ఉంటుంది. . . అవు నంతే! . . . అయితే ఆ చీర . . . ఆ జరీఅంచు రోజారంగు పట్టుచీర!?

సందేహం లేదు. . . ఆమే!. . . ఆమె. . . శ్యామల! శ్యామల!

మళ్ళీ మళ్ళీ చూశాను. సింధూర వర్ణపు ప్రపంచ పటంమీద బుడగలా ఆ చీర. . . అదే!

నేను వంతెనమీదనించి రోడ్డుమీది కెప్పుడు దూకానో నాకు తెలీదు. నేను మాత్రం రోడ్డుమీద నించి గబగబా ఊరివైపు నడుస్తున్నాను. పరిగెత్తానేమోకూడా! ఎవరికి తెలుసు? . . . ఏం పరిగెత్తితే? శ్యామల లేని ప్రపంచంలో. . . శ్యామల లేదని తెలుసుకున్న మనుషులు

**ఇతరులకోసం కష్టపడడంలో, త్యాగం చెయ్యడంలో గొప్పతనం ఉందంటారు. అయినా ఇతరులు ఎవరైనా తమకోసం కష్టపడితే, ప్రాణాలర్పిస్తే ఎంత తృప్తి చేకూరుతుందో చెప్పడం కష్టం. "మాకోసం..." అనుకుని ఎంత ఆహన్ని, గర్వాన్ని అనుభవిస్తారో ఊహించడం అసాధ్యం. ఆత్మీయులు మరణించారనే దుఃఖం కన్న తమకోసం ప్రాణాలు అర్పించారనే తృప్తే అధికంగా ఉంటుంది.**

పరిగెత్తితే తప్పు లేదు! కన్నీరు పెట్టినా తప్పు లేదు!

నా పరుగు ఫలించింది. ఫర్లాంగు దూరంలోనే రిక్షా దొరికింది. ఎక్కి "పోనీ" అన్నాను.

శ్యామల చచ్చిపోయిందా? చంపేశారా? ఏదైనా—ఎందుకు? కాలు జారిందేమో! అంత చిన్న కాలవలో కాలు జారితే చచ్చిపోతారా? ఒకవేళ పెద్ద కాలవలోనే కాలు జారితే పంచాయితీ బాధలు పడలేని వాళ్ళు ఈ పిల్లకాలవలోకి తోసేశారేమో! ఏమో!

శ్యామల అక్కడ దిక్కులేక చచ్చిపోయి. . . కాదు . . . చచ్చిపోయి దిక్కులేక నీళ్ళలో పడి ఉంటే, నేను ఆమెకు వ్యతిరేక దిశలో వెళ్ళిపోతున్నాను!

కాదు. పార్వతి లేని ఇల్లు నాకు దేవత లేని గుడి. శ్యామల లేని ప్రపంచం సౌభాగ్యరావుకి శ్మశానం! నే నిప్పుడు వాడి దగ్గిరికి తొందరగా వెళ్ళాలి. అవును.

అడ్రసు చెప్పి అర్జెంటుగా పోనిమ్మని రిక్షావాణ్ణి హెచ్చరించాను.

శ్యామలకి నే నేమౌతాను? ఏమీ కాను. శ్యామలభర్తకి నేను స్నేహితుణ్ణి.

సౌభాగ్యం నాకు బాల్యమిత్రుడు. కాలేజీతో పని తీరగానే విడిపోయాం. ఉద్యోగరీత్యా మూడేళ్ళనాడు నే నీ ఊరు రాగానే, బాల్యస్నేహం మళ్ళీ పరిమళించింది.

నా స్నేహితుడు సౌభాగ్యం భార్య శ్యామల! ఈ సంబంధం దృఢమైనదే! సన్నిహితమైనదే! కానీ. . . నాకు శ్యామల అంతేకాదు. అలా కాకపోవటం నా అదృష్టం. . . దురదృష్టంకూడా!

తెలుగు పల్లెలో ఈడొచ్చిన ఆడపిల్లని ఎందరు యువకులు పెళ్ళిచూపులు చూస్తారో! శ్యామలని కూడా ఎందరో కొందరు చూసి ఉంటారు. వాళ్ళలో నే నొకణ్ణి! స్నేహితుడి భార్యగాకాక శ్యామలకూ, నాకూ ఉన్న సంబంధం ఇది! అంతే!

తరవాత సౌభాగ్యానికి ఇల్లాలైంది. మిత్రుడి భార్యను గురించిన చర్చకి మనస్సు ఎదురు తిరుగుతుంది. కానీ, శ్యామల ఇప్పుడు లేదుగా! లేని శ్యామల ఎవరిదైతేనేం? కాదు. అలా వీల్లేదు... శ్యామలకు సంబంధించిన ఊహల మీద నాకు అధికారం లేదు.

కానీ శ్యామలని చూసిన రోజునే 'ఏమైనాసరే ఈమెనే చేసుకోవాలి' అనుకున్నానని గుర్తు చేసుకోకుండ ఎలా? నిజంగా ఆ వేళ నిండుమనస్సుతో అనుకున్నాను. అంటే నేను వ్యామోహంలో పడ్డానన్నమాట! నా నిర్ణయాన్ని చెప్తేనే అభ్యంతరాలు ఉంటాయని ఊహించలేకపోయానన్న మాట!

"వాళ్ళు అయిదు వేలకి మించి అణాగింజకూడా ఇవ్వరట! అందుకని మనం ఆ సంబంధం వదులుకున్నట్టే! . . . రేపు సోమవారం తెనాలి వెళ్ళి మరో పిల్లని చూసొద్దాం" అన్నాడు మామయ్య.

మామయ్యకి ఎలా చెప్పటమో నాకు తెలీదు. ఆయన ఏమనుకున్నాడో ఆపేస్తానన్నాడు. "కాదు, మామయ్యా! నాకు పై చదువు చదవాలనుంది" అన్నాను.

"అలా అయితే ఓ పని చేద్దాం. నీ పై చదువులు పూర్తయేసరికి మన రుక్మిణికి పెళ్ళీడొస్తుంది. నాకు ఉన్నది ఈ రుక్మిణీ, ఈ ఇల్లూ! అవునా? ఇల్లు అమ్మేసి దాని పెళ్ళి చేస్తాను. అదెలాగూ రాసిపెట్టి ఉన్నదేకదా! పోనీ, నీ కోసం ఇల్లు ఇప్పుడే అమ్మేస్తాను. ఆ డబ్బుతో నీ ఇష్టం వచ్చినంత వరకూ చదువుకో! మంచికట్నం వచ్చే సంబంధం చూసి నీకు చేస్తాను. ఆ కట్నం డబ్బుతో రుక్మిణి పెళ్ళి చేద్దాం. ఏమంటావు?" అన్నాడు మామయ్య.

మామయ్యకి దాపరికం లేదు. నా కోసం ఇల్లు అమ్మేస్తున్నాడంటే నా మీద ఎంత నమ్మకం ఉండాలి? తీరా నేను వ్యక్తిత్వం పెళ్ళి చేసుకోబోతూ కట్నం తీసుకోనని భీష్మించినా, తీసుకుని ఆయన కివ్వనన్నా ఆయన గతేం కాను? నిజంగా మామయ్య గొప్ప త్యాగమే చేశాడు. ఈ తిరకాసంతా అత్తయ్య కిష్టం లేదు. అసలు అత్తయ్యకి నే నంటేనే ఇష్టంలేదు. కానీ జాలి! "తల్లీ, తండ్రీ లేని పిల్లాడు. ఆస్తిపాస్తులు అసలే లేవు" అని నన్ను చూసి ఎంతో జాలిపడేది.

తమను చూసి ఎవరైనా జాలి పడితే కొందరికి కోపం వస్తుందిట! ఆఖరికి భార్యని చూసి భర్తయినా ఎప్పుడూ జాలి పడకూడదట! ప్రేమ మాత్రమే చూపించాలిట! అసలు జాలిలో నుంచి ప్రేమ క్రమంగా పుట్టుకొస్తుందిగదా, వీళ్ళకా సంగతి తెలీదా? ప్రేమ అనేది అలా నిరాధారంగా వేలాడుతూంటుందా? ఒక్క పెట్టున పెళ్ళున వచ్చి పడుతుందా? జాలీ, ఆప్యాయతా, ఆత్మీయతా, వాత్సల్యం, మమకారం. . . వగైరాలన్నీ మెల్ల మెల్లగా చేరి పెనవేసుకుని ప్రేమగా మారతాయిగదా!

ఏమో, నాకు అనుభవపూర్వకంగా తెలుసు! అత్తయ్య నా వంటి అనాథుణ్ణి



ఇంట్లో పెట్టుకోవలసి వచ్చిననాడు చాలా దూరం ఆలోచించింది. ఇంట్లో ఈడూ జోడైన ఆడపిల్ల ఉంది. అది రేపు "బావనే చేసుకుంటా. లేకపోతే చస్తా" నంటే, ఒక్కగా నొక్క కూతురు అనాథ వెధవని చేసుకుని ఆస్తీ, అత్తమామలూ, అయినవాళ్ళూ, అచ్చటా ముచ్చటా లేక అల్లాడిపోవలసి వస్తుంది. ఈ సంగతి ముందే ఆలోచించింది అత్తయ్య! కనకనే రుక్మిణిచేత నన్ను "అన్నయ్యా!" అని పిలిపించేది. అదే అలవాటై పోయింది. ఫలించింది కూడా! నేనూ, రుక్మిణీ ఒక తల్లికి పుట్టినట్టే పెరిగాం. క్రమంగా అత్తయ్యకి నా మీద ఉండే జాలిలో నుంచి ప్రేమ పుట్టుకొచ్చింది. రుక్మిణి నాకు చెల్లెలుగా మామయ్య అంగీకరించాడు. అంటే నన్ను తన కొడుగ్గా అత్తయ్య ఒప్పేసుకుంది!

అందుకే మామయ్య నా కోసం ఇల్లు అమ్మేశాడు. అమ్మడానికి ముందే అత్తయ్య నన్ను చాటుకి పిలిచి, నా చేత చేతిలో చెయ్యి వేయించుకుంది. "నాకు వచ్చే కట్నండబ్బు రుక్మిణి పెళ్ళికి ఇచ్చేస్తాను. నీ తోడుగా. . . మామయ్య తోడుగా. . . ఏడుకొండల వెంకన్నతోడుగా. . ." అని అత్తయ్య చెప్పగా నేను మూడు సార్లు ప్రమాణం చేశాను. కాలేజీలో చేరాను.

మామయ్యచేత ఇల్లు అమ్మించి, ఏడు వేలు నా చదువుకి వాడుకుని, అక్కర తీరిందికదా అని అయిదు వేలకే శ్యామలని చేసుకుంటాననడానికి నాకు అధికారం ఎక్కడుంది? నన్ను పెంచినందుకు, ప్రేమించినందుకు, తిండి పెట్టినందుకు ఇమ్మనటంలేదే మామయ్య!

"ఏమైనాసరే శ్యామలనే చేసుకుంటాను" అని నేను అనలేదు. అనలేనుకూడా. అవతల రుక్మిణి ఎదిగి కూర్చుంది, నా పెళ్ళి ఎప్పుడౌతుందా అని!

అందుకని శ్యామల నా ఊహల్లోనూ, కలల్లోనూ మాత్రమే మిగిలి



పోయింది కొంతకాలం! పార్వతిని చేసుకున్నాను. ఎనిమిది వేలు తీసుకుని! దానితో రుక్మిణి అక్కర నెరవేరి, సంసారభారం మాకు తీరింది!

పది మంది గల ఇంట్లోంచి వచ్చిన పార్వతికి నన్ను చూస్తే జాలి—తల్లీ, తండ్రీ, తోబుట్టువులూ లేని వాణ్ణని!

జాలి నా కిష్టమే. అది మెల్లిగా ప్రేమగా మారుతుందని నాకు తెలుసు కనక! మారిందికూడా!

పార్వతి జాలి ప్రేమగా మారినప్పటి నుంచీ శ్యామల నా ఊహల్లోంచి జారిపోయింది. ఆమె సౌభాగ్యాన్ని పెళ్లి చేసుకోవటంతో నా కలల్లోంచికూడా పూర్తిగా తొలగిపోయింది. ఇలా జరిగినందుకు నా కెంతో తృప్తి! ఇలా జరక్కుండా ఉంటే ఏమయ్యేదో ఆలోచిస్తే భయం!

* * *

''ఆపు! ఆపు!'' అని కేకేశాను.

రిక్షా ఆగింది. డబ్బులు ఇవ్వకుండానే దిగి, గుమ్మంలో కెళ్లి ''సౌభాగ్యం, ఒరే సౌభాగ్యం!'' అని కేకేశాను.

వెంటనే అనిపించింది—'శ్యామల తలుపు తీస్తే!!' నా గుండె ఝల్లుమంది.

ఒక నిమిషం తరవాత తలుపు తెరుచుకుంది.

''లేడు, నాయనా. . . క్లబ్బుగ్గాని వెళ్లాడేమో!'' అంది సౌభాగ్యం తల్లి.

ఎందుచేతనో నేను వెంటనే వెనక్కి తిరగలేదు.

''అమ్మాయి ఢిల్లీ వెళ్లిందిబాబు! నువ్విక్కడికే వస్తానని అబ్బాయి చెప్పేడు. రావటంలేదేం, నాయనా!'' అని అడిగిం దామె.

అప్పుడు నేను గిరుక్కున వెనక్కి తిరిగాను. ''రేపటినించీ వస్తానులెండి...'' అంటూనే రిక్షా ఎక్కాను.

ఆలోచనలు చలిచీమ లయ్యాయి.

గారాల కోడలు ఏమైపోయిందో తెలిస్తే ఈ ముసలిప్రాణం నిలుస్తుందా? కొడుకూ, కోడలూ కలిసి అలా ఏ సినిమాకో, షికారుకో వెళ్లిరావటం భయం. ఆ ముసలామె వాళ్లని గుమ్మంలో నిలబెట్టి దిగదుడిచి మరీ ఇంట్లోకి తీసుకెడుతుందిట! నిజానికి శ్యామలా, సౌభాగ్యం అంత కంటిపంటగానూ ఉండే జంట!

ఏ పాడుచూపుల దుష్ఫలమో ఇది!

మెయిన్‌రోడ్డుమీద జనాన్ని చీల్చుకుంటూ పరిగెత్తుతూంది రిక్షా.

అదుగో. . . ఆ షాపులోనే నేను జరీఅంచు రోజారంగు పట్టుచీర కొన్నాను!. . . అసలు అలాంటివి రెండు కొన్నాను!

ఒక్కొక్కటీ తొంభై రెండు రూపాయలు! సౌభాగ్యం పెళ్లినాటి పొద్దుట నేనూ, పార్వతీ ఆ షాపుకి వెళ్లాం. పెళ్లికొడుక్కి బట్టలు పార్వతి ఎంచేట్టు! పెళ్లికూతురికి చీరా, జాకెట్ పీసూ నేను ఎంచేట్టు! సరేననుకుని ఎంచి కొన్నాం.

''మనంకూడా అంతో ఇంతో కొత్త దంపతులమే గదా, మనమూ కొనుక్కుందాం'' అన్నాను నేను. ఏమీ లేదు, ఆ రోజారంగు పట్టుచీర పార్వతికికూడా కొనాలని! రెండునిమిషాలు బడ్జెట్‌పై తర్జన భర్జన పడి. . . ఆఖరికి లోటుబడ్జెట్‌నే ఏకగ్రీవంగా ఆమోదిస్తూ చీర కొనాలని తీర్మానించుకున్నాం. అయితే అలాంటి చీర ఆ షాపులో మరొకటి లేదు. పెళ్లి రాత్రెప్పుడో గదా అని పగలంతా ఊళ్లో షాపులన్నీ తిరిగి రెండో చీరను సాధించాం!

ఆ రెండు చీరల్లో ఒక చీర... ఇప్పు డెక్కడుంది? ఎట్నానికి పది ఫర్లాంగుల దూరాన మురుగుకాలవలో! బుడగలా ఉన్న జరీ అంచు పైట చెరగు! బుడగలో హరివిల్లు!. . . నా కళ్లు గిర్రున తిరిగాయి.

రోజా పూలెన్ని వాడిపోటం లేదు? ఉల్కలెన్ని రాలిపోడం లేదు? మనసులెన్ని ముక్కలు కావటం లేదు?

పిచ్చిసౌభాగ్యం! క్లబ్బులో పేకాడుకుంటున్నాడు! జరిగిన ఘోరం తెలియదు గదా! తెలియకపోవటమే అజ్ఞానం. ఆ అజ్ఞానంలో ఎంత సుఖం ఉంది! సమస్యలూ, తర్కాలూ, మీమాంసలూ . . . వగైరాలన్నీ జ్ఞానం వల్లనే గదా! కానీ మనిషి ఎప్పుడూ జ్ఞానాన్నే కోరి సమస్యల్ని ఎదుర్కోవటం లోనూ, పరిష్కరించుకోవటం లోనూ జీవిస్తాడు. ప్రశ్న, సమస్య లేని జీవితం హాయినివ్వొచ్చు. . . కానీ అందులో జీవం లేదు. మనిషి నిత్యం కోరుకునే ఎడ్వంచర్ లేదు. అజ్ఞానంలో ఉన్న సౌభాగ్యాన్నిప్పుడు జ్ఞానంలోకి తీసుకురావాలి నేను! ఆరు నూరైనా ఆపని నా వల్ల కాదు.

వాడు ఆడుతున్న టేబిలుకి అల్లంత దూరాన నిలిచి జాలిగా వాడివంకే చూస్తున్నాను. వా డెందుకో పకపక నవ్వుతున్నాడు! హాయిగా, నిండుగా, అందంగా నవ్వుతున్నాడు. వాడు నవ్వుతూంటేనే బాగుంటుంది. వాణ్ణి నవ్వనిస్తాను.

గిరుక్కున వెనుదిరిగాను. కానీ కా లాడలేదు. తల తిప్పి సౌభాగ్యం వంక చూశాను. వా డప్పుడే నన్ను చూశాడు. రమ్మని తలూపాడు.

''రాస్కెల్! ఎక్కడ తిరుగుతున్నావురా రెండు రోజుల నించీ?'' అన్నాడు దగ్గరికి వెళ్లగానే.

నేను మాట్లాడలేదు. బోయ్ కుర్చీ తెచ్చి వాడి వెనగ్గా నిల్చున్న నా వెనక వేశాడు.

''పోదాం, రా!'' అన్నాను మెల్లిగా.

''భలేవాడివి! నాటపాతిక పట్టేశారు!'' అన్నాడు.

''పోనీలే, రద్దూ!'' అన్నాను.

''ఏం అలా ఉన్నావు?. . . రెండు రోజులకే పెళ్లాంమీద బెంగెట్టుకున్నావా?. . . ఈ కట్ ఆడి పోదాం. ఉండు!''

వాడి కేవో జోకర్లు పడ్డాయి. వాటిలో బొమ్మజోకరుకూడా ఉంది. బొమ్మజోకరు నవ్వుతున్నాడు. వా డెందు కలా వెక్కిరింతగా నవ్వుతాడు? మహామహా మేధావుల్ని తన బానిసలుగా చేసుకున్నందుకా? అందుకే అయితే గర్వంగా నవ్వరాదూ? వెకిలి నవ్వు దేనికి?

సౌభాగ్యం ముచ్చటగా చూసుకుంటున్న ఆ జోకర్ని చూస్తే నాకు కంపరమెత్తుకొస్తూంది.

''కట్టూ లేదు, గిట్టూ లేదు. ఇప్పుడే పోదాం, పదరా!'' అన్నాను.

అలా అన్నందుకు వాడు కోప్పడతాడేమో అనుకున్నాను. ''ఈ ఆటైనా ఆడనీ!'' అన్నాడు.

జోకర్ కళ్లు చిట్లించి, బుగ్గలు ఉబ్బించి మరీ నవ్వుతున్నాడు. ''ఆ వెధవజోకరుగాణ్ణి జల్లెపొడ మూసెయ్యరా!'' అన్నాను. నా కంఠస్వరం వణికిందేమో!

''ఒరే! నువ్వలా చెప్పేస్తే, డ్రాప్ చేసేస్తారా!'' అన్నాడు.

నేను నిజం చెప్పేస్తే వాడు నిజంగానే డ్రాప్ చేస్తాడు! అయినా నా దారిని నేను పోతుంటే నా కెందుకీ బాధ్యత! నేను వాడికి చెప్పాలా?. . . చెప్పను. నా వల్ల కాదు. నా వల్ల కాదని నే ననుకుంటూంటే ఎదురుగా ఆ జోకరుగాడు ఇకిలిస్తూ కనిపిస్తున్నాడు. వాణ్ణి అమాంతంగా ఎత్తి కాలవలో పారేస్తే చేపలు పీక్కుతింటాయి వెధవని!. . . అవును; చేపలు పీక్కుతింటాయి. . .!

ఆట సౌభాగ్యమే కొట్టాడు. నేను కళ్లు తుడుచుకున్నాను.

''సగం పూడింది. చాల్లే. పద'' అంటూ లేచాడు వాడు.

ఇద్దరం వాడి ఫియట్‌లో ఎక్కాం. వాడు డ్రైవ్ చేస్తూంటే నేను పక్కన కూర్చున్నాను. అది శ్యామల చోటు. కొంతదూరం పోయాక గుర్తించాను. మేము వాళ్లింటివైపుగా వెళ్లటం లేదని!

''ఇటెక్కడికి?'' అన్నాను.

''హిల్టుకి: హోటలుకి పోదాం. ఇప్పుడు వెళ్లి అమ్మని ఇబ్బందిపెట్టడం దేనికి. . .'' అన్నాడు.

''ఆదేం?'' అనడిగాను.

''శ్యామల లేదు.''

'ఛీ, నోర్మూయ్!' అందా మనుకున్నాను. శ్యామల ఊళ్లో లేదన కూడదూ?

గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. గొంతు తడారిపోయింది.

''ఊళ్లో లేదా?'' అన్నాను.

''లేదు. పొద్దున్నే రఘువాపురం వెళ్లింది, వాళ్ల అక్కయ్యకి మగపిల్లాడు. బారసాలట!''

అయితే కావచ్చు. కానీ శ్యామల ఎక్కడుంది? పొద్దున ఉంది. ఇప్పుడు లేదు. . . లేదని నే నెలా చెప్పగలను? లేదేమోనని నా అనుమానం. అనుమానాలు అప్పుడప్పుడు నిజ మౌతాయి. ఆమె ఉండాలని నా కోరిక...! కోరికలు అప్పుడప్పుడూ వ్యర్థమౌతాయి. నిజం ఎప్పుడూ నిజమే అయినా శంకించి తేల్చుకున్నప్పుడు అది దృఢమౌతుంది. అబద్ధం బలహీనమైనదే అయినా శంకించి తేల్చుకున్నప్పుడు తృప్తిగా ఉంటుంది. ఏమైనప్పటికీ శంకించటమే మంచిదా?

నేను శంకించటం లేదు. కళ్లతో చూశాను. సిందూరపు బుడగలో ఇంద్ర ధనుస్సు!. . . జరీఅంచు. . . రోజా రంగు చీర!. . . ఈ విషయంలో నేను జ్ఞానిని! వీడు అజ్ఞాని!

ఈ అజ్ఞానినిప్పుడు రాఘవాపురం తీసుకుపోవాలి. ఎలా?

“బారపాలకి నువ్వెళ్లవా?”

“రేప్పొద్దున్నే పోవాలి. . .”

“ఈ పూట ఇక్కడ వెలగబెట్టే రాచకార్య మేమిటో?”

“ఇదే! డెబ్బయి రూపాయలు పోగొట్టుకోలా, పేకాటలో!” అంటూ నవ్వుతున్నాడు.

“అయిందిగా! ఇక ఇప్పుడు వెడితే పోలా?” అన్నాను. ఎలా అన్నానో నాకే తెలీదు. నా స్వరంలో సహజత్వం ఎక్కడ లోపిస్తుందో అని బెరుకు! మరి వాడి కెలా వినిపించిందో!

“వెళ్లచ్చుగాని. . . పొద్దుపోయి ఇప్పుడెందుకు లెద్దూ!”

‘కాదు, కూడదు ఇప్పుడే వెళ్లాలి’ అంటే?

“ఇక్కడుండి చేసేది లేనప్పుడు వెడితేనే మంచిది. ఓ పూట ముందు వెళ్లినందుకు వాళ్లు సంతోషిస్తారు.”

“అంతేనంటావా!” అంటూ వాడు ఆలోచనలో పడ్డాడు.

కారు హోటలుముందు ఆపాడు.

“నేను మీల్సు తీసుకోనురా. కాఫీ తాగుతాను.” అన్నాను.

“అయితే నేనూ అంతే. . . సరే, ఓ పని చేద్దాం. ఇంటి కెళ్లి అమ్మతో చెప్పి రాఘవాపురం వెడదాం. నువ్వు కూడా రా! రేపు మధ్యాహ్నానికి వచ్చేద్దాం” అన్నాడు వాడు.

నే నెందుకు పిలవని పేరంటానికి! . . . అయినా నే నేమీ మాట్లాడ లేదు. నేను రానంటే, వాడట్టే బలవంతం చెయ్యకపోతే, నే నీ రాత్రి ఎక్కడుండేది, ఎలా బతికేది, నాలో ఈ ఆరాటనతో?. . . ఏణ్ణిప్పుడు వదిలేసి. . . మళ్లీ ఎప్పుడు ఏ పరిస్థితుల్లో చూస్తాను?

అవసరాలన్నీ తీర్చుకుని బయలు దేరేసరికి పదిన్నరయింది. ఆలస్యానికి ప్రాణం గిలగిల్లాడిపోతూంది.

నేను షికారుకి వెళ్లిన రోడ్డు పట్టింది కారు. దూరంగా ఆ వంతెన! అక్కణ్ణించే ఎడమ దిక్కుకు మళ్లీ కాలవగట్టు వెంట ఉన్న కంకరరోడ్డు మీదుగా వెడుతూంది కారు. ఒక నాడా రోడ్డువెంట శ్యామలని చూడ్డానికి వెళ్లాను. తృప్తిగా తిరిగి వచ్చాను. ఈనాడు?

మూగవెన్నెలలో వంతెన తెల్లగా కనిపిస్తూంది. దాన్ని సమీపిస్తున్న కొద్దీ నా కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. శరీరంలో ఎక్కణ్ణించో వణుకు పుట్టుకు వస్తూంది.

కారులైట్లు వంతెనమీద పడ్డాయి. వంతెన భూతంలా వచ్చేస్తూంది. నేను ప్రేతంలా బిగుసుకుపోతున్నాను!

వంతెన!. . . కారు మెల్లిగా ఎడమవైపుకి మళ్లుతూంది. “ఆపరా!” అన్నాను. ఎందుకంత బిగ్గరగా అన్నాను!

కారాగింది. “ఏమిట్రా?” అన్నాడు వాడు.

నేను దిగాను. “వెన్నెల బావుంది . . .” అన్నాను.

నా బొంద! ఏమిటో అన్నాను. ఎవడి క్కావాలి వెన్నెల! మెల్లిగా వంతెన మీదికి వెళ్లాను.

“మూణ్ణెల్లయిందనుకుంటాను. అప్పుడూ శ్యామల రాఘవాపురంలో ఉంది. నేను క్లబ్బునుంచి బయల్దేరాను. రాత్రి పదకొండు అవుతుందేమో, దూరంనుంచి చూశాను. వెన్నెల్లో ఈ వంతెనమీద మనిషి కూర్చున్నట్టు కనిపించింది. తీరా లైట్లు వంతెన మీద ఆనేసరికి ఎవరూ లేరు. అయితే ఖంగారు పడలేదనుకో. . .” వా డేదో చెప్పుకుపోతున్నాడు.

నా గుండెలు ఝల్లుమనాలని వాడు ఆ సంఘటన చెప్పకపోతే, మరో విషయ మేదైనా చెప్పకూడదూ?

వంతెనమీదనించి నీళ్లలోకి తొంగి చూశాను.

వా డింకా చెప్పుతున్నాడు. . .

“కారు ఆపి చుట్టూ పరిశీలనగా చూశాను. ఎక్కడా మనిషే కనిపించ లేదు. మరి నా క్కనిపించిం దేమిటంటావు?”

శవం అక్కడ లేదు. తల తిప్పి నీటివాలువెంట వెన్నెల్లో చూడగలిగి

పాపకి పళ్లువస్తున్నాయా? అజీర్ణమా? ఆరోగ్యం బాగాలేదా?
అమృతాంజన్ గ్రైప్‌మిక్స్‌చర్


మంచి గుణం ఇస్తుంది. జీర్ణశక్తిని పెంపొందించి బాగా ఆకలి వేసేట్లు చేస్తుంది. పాప ఆరోగ్యంగా ఉంటుంది.
అమృతాంజన్ లిమిటెడ్

FDSA1454TE

పండిత డి గోపాలాచార్యులు వారి
బాలపాశ
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100 జి.న్. రోడ్ మదరాసు 17

తెల్లవెంట్రుకలుండవు
పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ మా "కేష్‌రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవెంట్రుకలను నల్లవిగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—
Bharat Treatment Centre (R),
P. O. Katri Sarai (Gaya)

నంత దూరం చూశాను. లేదు. వెళ్ళి పోయింది. . . శ్యామల!. . . మళ్ళీ కనిపించకుండా. . .! ఒకవేళ ఇదంతా నా భ్రాంతి కాదుగదా!

"మాట్లాడవేమ?" అన్నాడు వాడు.

ఉలిక్కిపడ్డాను. "నీ క్కనిపించింది కుక్క నా!" అన్నాను మెల్లిగా!

"పోనీ, అదైనా కనిపించాలిగా!" భ్రాంతేమో

వాడు ధన్యార్థాలు లేవనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూనే ఏదో దయ్యం కథ మొదలుపెట్టాడు.

మళ్ళీ కారు బయలుదేరింది. ఒక వంక కాలవ. మరొక వంక పంటచేలు. గాలి రివ్వున వీస్తోంది. నా నుదురంతా చెమట కమ్ముకుంది!

చుక్కలు రెక్కలు కట్టుకుని నా వెంట ఎగిరి వస్తున్నాయి. నీళ్ళు గట్టుగా, మెల్లిగా వెనక్కి పారి పోతున్నాయి. ఆ నీటివెంట ఆ నీటి కంటె వేగంగా నా ఆలోచనలు పరుగెత్తి దాటి వచ్చిన వంతెనను దాటి నీటి వాలువెంట పోయి పోయి ఎక్కడుందో తెలీని ఆ జలీలంచు. . .రోజా రంగు. . . శ్యామలచుట్టూ కోటి కోటి ప్రదక్షిణాలు చేస్తున్నాయి. ఆ చోటు విడిచి కదలమంటున్నాయి.

ఈ కట్టె ఈ కారులో మిగిలి పోయింది. ఈ కట్టెకు దయ్యాల కథలు చెప్పుతూ, సహధర్మిణి సందర్శనా కాంక్షతో వాడు కారు నడుపుతున్నాడు.

మిథ్యలోనుంచి పుట్టిన నిజాన్ని పట్టుకుని వేళ్ళాడుతున్నాను నేను!! నిజంలోంచి పుట్టిన మిథ్య కోసం కథ అల్లుతున్నాడు వాడు! గెలుపు వాడి. ఓటమి వాడిది. వాడు ఓడిపోగా మిగిలిన గెలుపు నా కెందుకు? నే నెప్పుడో ఓడిపోయాను.

కాలవ వంపు తిరిగింది. దానివెంట దారికూడా వంపు తిరిగింది దానివెంట కారు వంపు తిరుగుతూ ఉండగా— "గండి... గండి" .అని నే నరుస్తూనే ఉన్నాను. కారు దుబుక్కుని పెద్ద చప్పుడు చేస్తూ గండిలో దిగబడి పెద్ద చప్పుడై నిలిచిపోయింది.

నా నుదురు అద్దానికి కొట్టు కుంది. వాడు నా వైపు తిరిగి, నన్ను పరిశీలనగా పరికించి నవ్వేశాడు.

"బాడ్ లక్!" అంటూ దిగాడు. నేనూ దిగాను. అర్ధ గజం వెడల్పున్న గండిలో ముందుచక్రాలు రెండూ అర్ధగజం లోతుకు దిగబడ్డాయి.

"దీన్ని లేవదియ్యడానికి ఒక ట్రాక్టరు, లేదా దాని శక్తికి సమాన



బాకి రేవు ఫోటో—ఎస్. బి. టకల్‌కర్ (కొల్హాపూర్)

మగు పన్నెండుగురు మనుష్యులకు రెండు గంటల కాలం పట్టును. కాలవలోనే పడిపోయి ఉంటే ఎంత మంది మనుష్యులు కావలెనో చెప్పరా, బడుద్ధాయి!" అన్నాడు సౌభాగ్యం.

నేను సిగరెట్టు ముట్టిస్తున్నాను.

"నీకు రెక్కలు రావు. నేను చెప్పనా?. . . నీకు నలుగురు, నాకు నలుగురు" అన్నాడు.

"చాల్లే, నోరుముయ్! అయినా ఎంద కంత స్పీడ్?"

వాడు నవ్వేశాడు. . . "ముందు గజ్జెల చప్పుడు వినిపిస్తోందా, వెనక పాలేరు రాఘవులుగాడు పరిగెత్తు తున్నాడా—నేను చెపుతున్న కథలో అది రసవత్తరమైన ఘట్టం గదా, అందుకే అంత స్పీడు!"

"ఓసారి పైకి చూసేడు!"

"ఏముంది, మబ్బులు కమ్ముకొస్తున్నాయి. కుండపోతగా వానకురుస్తుంది. మనం కార్లో చెరో సీట్లో తెల్లవార్లూ దయ్యాల కథలు చెప్పుకుంటూ పడు కుంటాం. తన బంధువుని గురించి చెప్పుకుంటున్నామని పసిగట్టిన ఏ ఆడ దయ్యమైనా కార్లో దూరిస్తే! రేపో కథ రాసుకో!"

"ఇంకా ఎన్ని మైళ్ళుంది?" అనడిగాను.

వాడు వెంటనే పసిగట్టి "నేను నడవలేను, బాబూ!" అన్నాడు.

"నేను వెళ్ళి అల్లుడు గారికి రెండెడ్ల బండీ పంపిస్తాలే! ఎన్ని మైళ్ళుందో చెప్పు!" అన్నాను.

"మూడు మైళ్ళయినా ఉంటుంది. అయినా. . ." అని వాడు అంటూంటే నేను అడ్డుపడి కొంచెం హుషారు తెచ్చుకుని—"మూడు మైళ్ళలో అత్తారిల్లు పెట్టుకుని అర్ధరాత్రివేళ ఈ అడివిలో పడుంటాననే చవటతో నేను తెల్లవార్లూ కూచోలేను. బాబూ!

. . . నోరు మూసుకుని నడు" అన్నాను.

వాడు ఈల వేశాడు. బాగుందనిపించిందేమో, పాట మొదలుపెట్టాడు.

నడక సాగించాం. తొందరగా నడవాలో, మెల్లగా నడవాలో నాకు తెలీటం లేదు. ఘోరమైన నిజాన్ని తెలుసుకోడానికి తొందరెందుకు? కానీ భ్రాంతిలో ఎంత కాలమని బ్రతకటం? కొన్ని నిజాలకంటె భ్రాంతే సుఖంగా ఉంటుంది. భ్రాంతి అని తెలిసి ఉండీ, దాన్నే నిజమనుకుంటూ కొంత కాలం సుఖంగాఉండటంవల్లనే జీవితంలో సుఖం లేని మనుషులు జీవిస్తున్నారు. నేనూ అలా ఎందు కుండకూడదు? నా కెందుకీ తొందర? అయినా నాతో పాటు మరొకడున్నాడు. వాడు భ్రాంతికి మించిన అజ్ఞానంలో ఉండటాన్ని నేను సహించలేకుండా ఉన్నాను.

నా నడకమీద నా కేమీ అధికారం లేనట్టు నడుస్తున్నాను నేను! బహుశా వాడి నడక వేగాన్నే నేను అనుకరిస్తున్నానేమో!

దూరంగా గ్రామం తాలూకు కొద్ది దీపాలు మినుకు మినుకు మంటున్నాయి. వాడేదో చెపుతున్నాడు. మాట్లాడటంలో చిత్రాలు చూడాలంటే వాడినే చెప్పాలి. వాడు కబుర్లు చెపుతూంటే చుట్టూ శ్రోతల సంఖ్య పెరుగుతూంటుంది. ఆ సంఖ్య పెరిగినకొద్దీ వాడు కబుర్లు చెప్పే రీతులు మారుతూంటాయి. నే నొక్కణ్ణే శ్రోతనై ఈ పూట వాడిని ఇబ్బంది పెడుతున్నానేమో! కానీ వాడికి రోజా ఇంట్లో ఉండేది ఒక శ్రోతేగా!

వాడు నా చెవి దగ్గిర కబుర్లు గుండ కొట్టి పోస్తున్నాడు. నాకు కావలిసిందీ అదే!

క్లాసులో మాస్టారు పాఠం ఎంతసేపు చెప్పినా ఫరవాలేదు, ప్రశ్నలు అడక్కుండా ఉంటే! అసలు నాకు బుద్ధి లేదు. ఉంటే, శ్యామల చచ్చిపోతుందని ఎందు కనుకుంటాను? శ్యామల భర్త హుందాగా ఉండే అందగాడు. అన్నీ ఉన్నవాడు. అనుకూలుడు. వాడి భార్య ఎందుకు ఆత్మహత్య చేసుకుంటుంది?. . . ఏమో! ఎవరి

( తరువాయి 56వ పేజీలో )

## బుడగ

( 39 వ పేజీ తరువాయి )

కేమి బాధలున్నాయో!. . . ఇదుగో ఈ ఆలోచనే నా జ్ఞానంమీద తెరగా పడుతుంది.

శ్యామల మనస్సులో ! అటువంటి ఆలోచనలు ఉంటాయనడానికి నిదర్శన మేమిటి? ఏమీలేదు. కానీ శ్యామల దేనికో అనంతృప్తి చెందుతూ ఉండి ఉంటుందనుకుంటే నా కెందుకో తృప్తి! ఎందుకు?

ఈ గుర్రానికి పగ్గాలు వేసి పట్టి ఉంచినా నిలవటంలేదు!

నిండు మనస్సుతో నేను శ్యామలను చేసుకుందామనుకున్నాను. కొన్నాళ్ళు శ్యామల నా భార్యే అయి పోయినట్టు ఆలోచనలు సాగించాను. కలలు కన్నాను. మరి శ్యామలకూడా నా లాగనే. . .?

నా ఆలోచన ఇక్కడ తెగిపోతుంది. ఎప్పుడూ ఇంతే!. . . ఎవరో తెంపే స్తారు. శ్రుతులు మేళవించుకుని ఇక రాగాలాపన చేద్దామనుకుంటుండగా ఎవరో తీగ తెంపేస్తారు! ఎవరు? ఇంకెవరు? సౌభాగ్యమే! కానీ ఈ వేళ వాడు ఏమీ చెయ్యలేకపోతున్నాడు. నా ఆలోచనలు ముందుకు సాగు తున్నాయి. గుర్రాలు పగ్గాల్ని తెంపు కున్నాయి. శ్రుతిమించి రాగాన పడ్డది.

పెళ్లిచూపుల తరవాత శ్యామలకూడా నన్ను గురించి కలలు కని ఉంటుంది. అది సహజం. మరి ఆ కలలన్నీ ఏమైనాయి? కరిగిపోయాయా? చెరిపివేసుకుందా? అవును. నేను చెరిపి వేసుకోలేదా!

నేను నా కలల్ని చెరిపివేసుకున్నానా? అది నా వల్ల సాధ్యమా? సాధ్యమే అయిందే! అయినప్పుడు మళ్ళీ ఆ కలల గురించి ఆలోచన లెందుకు వస్తున్నాయి?

శ్యామల మనస్సులోని కలలు చెరిగి ఉండవు. కొన్ని అలాగే నిలిచి ఉంటాయి. చెరిగిపోతే బాగుండునని మనిషి కోరు తున్నాడు. భద్రపరిచేందుకు ఎవరో తంటాలుపడుతున్నారు!

కలల కోసం చచ్చిపోతారా మనుషులు? నిజమే! మనుషులు అసలు ఆత్మహత్యలు చేసుకునేది కలలు నిజాలు కాకపోవటంవల్లనే! ఆత్మహత్య చేసుకున్న వాళ్లందరికీ ఏవో కల లుంటాయి!

శ్యామల కలలు కన్నది. అవి నిజాలు కాలేదు. ఆత్మహత్య చేసుకుంది. ఆలోచన అమానుషంగా ఉందా, సహజంగా ఉందా? అని తర్కిస్తూంది మెదడు!

తన కోసం ఒక మనిషి ప్రాణా లర్పిస్తే మనిషి కెంత తృప్తి! "నా కోసం. . ." అనుకుని ఆ మనిషి ఎంత ఆహాన్నీ, గర్వాన్నీ పొందుతాడో? ఆత్మీయులు మరణించారనే దుఃఖం లోనే 'తన కోసం' జీవితాన్నే అర్పించా రనే తృప్తి గుప్తంగా ఉంటుంది!

నాకీ తృప్తిమీద ఆపేక్ష! నాకీ ఆలోచన రాగానే నేను చచ్చిపోతే బాగుండేది. మహాపురుషుల్ని చంపినవా ళ్లున్నారు. 'చంపినట్టు సగర్వంగా ఒప్పుకున్నారు. కానీ నేను చావలేదు. ఈ తృప్తి నన్ను చావనీయదు. నా కోసమే శ్యామల చచ్చిపోయిందను కుంటే నా కెంత తృప్తి!. . . శ్యామల బ్రతికేఉంటే ఎంత హాయిగా ఉంటుంది! నా కప్పుడు ఆలోచించే స్వేచ్ఛకు హద్దులు ఉంటాయి. కానీ, శ్యామల చచ్చిపోతే, ఆత్మహత్య చేసు కుంటే, నా ఆలోచనలన్నీ నా స్వాధీనం లోంచి విడుదల అవుతాయి.

శ్యామల బ్రతికేఉంటే నేను స్వేచ్ఛగా ఆలోచించడానికి వీల్లేదు. ఒకవేళ ఆలోచిస్తే. . . అప్పుడు పార్వతి లేదు. సౌభాగ్యరావు లేడు. ప్రపంచమే లేదు. అందుకే. అందుకు శ్యామల చచ్చిపోవాలా? నా ఆలోచనల స్వేచ్ఛను వదులుకోవాలా?

శ్యామల చచ్చిపోయి కనిపించింది. నాకు కావలిసిం దిదేనా?. . . ఊళ్లో నడుస్తున్నాం. గ్రామం నిద్దట్లో ఉంది. పిడి పిచ్చి, శ్యామల ఇంకా ఉందని!

'శ్యామల ఉండదు. పార్వతి వచ్చేస్తుంది.' నా మనస్సులోకి ఉల్లాసం ప్రవేశిస్తూంది.

దూరంగా శ్యామలా వాళ్ల ఇల్లు... ఎంత నిర్జీవంగా ఉంది! ఏం పోగొట్టు కుంది? ఆ ఇల్లు నాకు పరిచయమే! పెళ్లిచూపులకి వచ్చాను. నే నో కుర్చీలో కూర్చున్నాను. శ్యామల చాపమీద కూర్చుంది. పెళ్లిచూపులంటే శ్యామల నన్ను చూడాలిగా! చూసినప్పుడు. . . నేను నా చూపులు కలిపాను. ఆ కళ్లలో తృప్తిని నేను చూశాను. ఆమెకూడా నాలో తృప్తిని చూసి ఉండాలి. ఎంత అమాయకురాలైనా నన్ను చూడగానే నేను తృప్తి పడు తున్నట్టు తెలుసుకోవాలని నా ముఖ మంతా తృప్తితో వెలిగించాను. నా తృప్తి చూసి ఆమె పొంగిపోయి ఉంటుంది. అది తన తృప్తి కంటె గొప్పది!

అందుకే శ్యామల ఉంటే నాకు సుఖం లేదు. నా ఆలోచనలే నన్ను వెంటాడుతాయి. నాకు ఈ బందిఖానా తప్పదు. యావజ్జీవ కారాగారవాసం తప్పదు.


కాదు. సౌభాగ్యరావు స్నేహితుడు. శ్యామల నాకు అప్సరాలు. వాళ్లిద్దరూ చిలకాగోరింకల్లా ఉంటారు. వాళ్ళు సుఖపడాలి. నూరేళ్ళు సుఖపడాలి. అప్పుడు నేను గుర్రాల్ని కట్టేయ్యాలి. శ్రుతులు సరిచేయకూడదు. అయినా అందు ఆనందం ఉందిగదా!. . . ఉంది ఉంటే శ్యామల ఉండితీరాలి.

సౌభాగ్యరావు తలుపు తట్టాడు. పిడి మని అయిపోయింది. నా ఆలోచనల వాహిని కున్న ఆనకట్ట తలుపులు పైకి ఎగిరిపోతున్నాయి. వాడు గొల్లు మంటాడు. అంతా అంటారు. అంతా అంటే నా కెందుకు. . . సౌభాగ్యరావు అనకూడదు. . . నేనూ అనటం మానేస్తాము. గుర్రాల్ని చంపేసి, వీణని తగలబెట్టి, చుట్టూ గోడలు కట్టుకుని వాళ్ళని చూసి నేనూ నవ్వుతాను. మన వాళ్ల సంతోషం మన సంతోషం కాదా!. . . 'శ్యామలా! వచ్చెయ్! నీ సింహాసనాన్ని నేను అపహరించను. నీ కిరీటాన్ని నీ శిరస్సునే ఉంచుతాను..." నేను గొణుగుతున్నాను.

తలుపు తెరుచుకుంది. ఎదురుగా...!

రోజారంగు. . . జరీఅంచు. . . పట్టుచీర. . .!

★


# అమృతాంజనం

## చప్పున పోగొడుతుంది!

తలనొప్పి, జలుబులు, బెణుకులు, కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాల లోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను. జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్ AM-5981